MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 31-03-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రూ. 340 కోట్ల స్కామ్‌పై కాట ఫైర్
# హరీష్ రావుకు కౌంటర్ అటాక్

- భూ కబ్జాలు, మైనింగ్ అక్రమాలుడ పటాన్ చెరులో రాజకీయాలు హీట్
- హరీష్ రావుపై కాట ఘాటు విమర్శలుడ మీ వాటా ఎంత అని ప్రశ్న
- మహిపాల్ రెడ్డి లక్ష్యంగా కాట దాడి స్కామ్ ఆరోపణలతో కలకలం
- సీబీసీఐడీ విచారణకు సవాల్డ కాట శ్రీనివాస్ గౌడ్ ఫైర్
- అసెంబ్లీలో నిజాలు చెప్పకుండా తప్పులను కప్పిపుచ్చుతున్నారు
- గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడిని కాపాడటం అంటే తప్పులను ఒప్పుకున్నట్టే
- నిజాయితీ ఉంటే వెంటనే సీబీసీఐడీ విచారణకు వెళ్లండి!
- భూ స్కామర్లను కాపాడటమే మీ రాజకీయ ధర్మమా?
- ఆమీన్పూర్ నుంచి పోచారం వరకు భూ కబ్జాలు జరిగాయి
- మహిపాల్ రెడ్డి చరిత్ర రాస్తే రామాయణండ చదివితే మహాభారతం
- ఊసరవెల్లి కంటే ఎక్కువగా పార్టీలు మార్చిన నేత
- ప్రజల భూములు దోచుకునే వారిని కాపాడే రాజకీయాలు ఎక్కువ రోజులు నిలవవు
- పేదల కన్నీళ్ల మీద రాజకీయం చేసే రోజులు పోయాయి
- విలేకరుల సమావేశంలో పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్





పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 30: పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి హరీష్ రావుపై, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరులపై తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై జరిగిన చర్చలో హరీష్ రావు వ్యవహారం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గూడెం మహిపాల్ రెడ్డి తమ్ముడిని వెనకేసుకురావడం ద్వారా తప్పులను సమర్థిస్తున్నారని ఆరోపించారు. నిజాయితీ గలవారు అయితే సీబీసీఐడీ విచారణకు డిమాండ్ చేయాలని సవాల్ విసిరారు. ప్రభుత్వం కావాలని చేస్తున్నదని అనడం బాధాకరమని అన్నారు. భూ కబ్జాలు, అక్రమాలపై వచ్చిన ఆరోపణలను తేలికగా తీసుకోవడం సరైంది కాదని అన్నారు. తప్పులు చేస్తే కేసులు పెట్టి జైలులో వేయక శాలువ కప్పి సన్మానం చేస్తారా అని హెద్దేవా చేశారు. ప్రభుత్వం పై బురద జల్లే కార్యక్రమం మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీ వేదికైన సమయంలో ప్రజల సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడితే బాగుంటుందని సూచించారు. స్కామర్లు, దొంగలు, భూ కబ్జాదారులను వెనకేసుకుని రావడం బాధాకరమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గూడెం మహిపాల్ రెడ్డి గురించి, ఆయన తమ్ముడి గురించి చెట్టును అడిగినా, పుట్టను అడిగినా చెబుతారని విమర్శించారు. 2023 మార్చి నెలలో మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని అప్పుడే మైనింగ్ శాఖ క్లోజర్ లెటర్ ఇచ్చిందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలో 38 కంకర క్రషర్లు ఉన్నాయని, ఏ ఒక్క దానికి అనుమతులు లేవని గూడెం మహిపాల్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని హెద్దేవా చేశారు. అందరూ ఆక్రమణలు చేసి వ్యాపారాలు చేస్తున్నారని, ఎవరూ ఫిర్యాదు చేయలేదని ఎమ్మెల్యే చెప్పడం ఆయన నిజాయితీకి నిదర్శనమని అన్నారు.



## లోక్ అదాలత్ కు భారీ స్పందన

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



5399 కేసుల పరిష్కారం

423 ఎఫ్ఐఆర్,1017 ఈ పెట్టి, 3812 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం

2లో

## రెచ్చిపోతున్న మొబైల్ చోరీల ముఠా

### ప్రయాణికులే టార్గెట్గా గా పెట్టుకొని మొబైల్ దొంగతనాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో గత వారం రోజులుగా వరుసగా జరుగుతున్న మొబైల్ దొంగతనాలు స్థానికుల ప్రజల్లో తీవ్ర ఆందోళన కు గురిచేస్తుంది చిట్యాల బస్టాండ్ మరియు భువనగిరి రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఈ చోరీలు ఎక్కువగా జరుగుతున్నాయి ముఖ్యంగా బస్సు ఎక్కే సమయంలో ప్రయాణికుల రద్దీని ఆసరాగా తీసుకొని దొంగలు వారి జేబులో నుంచి మొబైల్ ను దొంగతనం చేస్తున్నారు ఇప్పటికే పలువురు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ప్రాథమిక సమాచారం తెలుస్తుంది ప్రయాణికులకు బస్టాండ్ వద్ద రద్దీ ప్రాంతాల్లో తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు



# లోక్ అదాలత్ కు భారీ స్పం దన

**ఆదిలాబాద్ :** మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పం దన వచ్చిందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. ఆదివారం పోలీసు ము ఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరి ష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్ర జలు, విశేష స్పందనను చూ యించి రాజి కుదుర్చుకొని, ఇ రు వర్గాల కక్షిదారులు విజ యవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జి ల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 5399 కేసు లుగా గుర్తించబడిందని తెలి పారు. ఇందులో ఐపిసి కేసు లు 423 పరిష్కరించగా, 101 7 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసులు 3812 ఉంద గా వాటికి రూ 38,13,000/- ఫైన్ విధించినట్లు తెలిపారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 49 సైబ ర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 9,95,846/- ఉ త్తర్వులు వచ్చినట్టు తెలిపా రు. ప్రత్యేకంగా 147 ఎక్సైజ్ కే సులను పరిష్కరించినట్లు దా నికి గాను 7,35,000/- జరి మానా విధించినట్లు తెలిపా రు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసు లు, నేర నిరూపణ ఉన్న నింది తులు స్వయంగా న్యాయస్థా నాలకు హాజరై తప్పులను ఒ ప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లా ట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివా దములు, అత్తింటి వారి వేధిం పులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితు లు కలిసి హాజరై రాజీమా ర్గం లో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసు లను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను ని ర్వర్తించిన కోర్టు డ్యూటీ అధి కారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించారు. జిల్లా పో లీసు వ్యవస్థతో వివిధ సమా



వేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావ డానికి కృషి చేసిన జిల్లా ప్రధా న న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థకు పోలీస్ శాఖ తర పున ప్రత్యేక కృతజ్ఞతలు తె లిపారు. ప్రతిరోజు శాంతి భద్ర తల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ వి ధులను పర్యవేక్షిస్తూ లోక్ అ దాలత్ విజయవంతం కావ డానికి కృషిచేసిన పోలీసు సి బ్బంది ఉట్నూర్ ఎఎస్పీ రు త్విక్ సాయి కొట్టే, ఆదిలాబా ద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి సిబ్బంది సీఐ అంజ మ్మ, ఎస్ఐలు దివ్యభారతి, హాకీం, సిబ్బంది సుభాష్ యా దవ్, శ్రీనివాస్, అత్తవుల్లా, ల ఖన్, వినోద్, సతీష్వర్, పెంచా ల వెంకటేశ్వర్లు, సిబ్బంది తది తరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించారు.

# చెన్నూరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్**



**మంచిర్యాల, 30,మార్చి** రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని పంచక్రోష గోదావరి ఉత్తర వాహిని తీర ప్రాంతమైన చెన్నూరును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ డిమాండ్ చేశారు. చెన్నూరు పట్టణంలోని భాజపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రత్యేక శ్రద్ధ చూపించి చెన్నూరు ప్రాంత ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని 500 కోట్ల ప్రత్యేక నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం ఉన్న గోదావరి తీరంలోని పుష్కర ఘాట్లను అభివృద్ధి చేసి, భక్తుల కోసం శాశ్వత శర్ద మండపాలు నిర్మించాలని సూచించారు.గోదావరి లో ప్రత్యేక కాలువ నిర్మించి నీటిని చెన్నూరు ఒడ్డుకు అనుకూలంగా మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, గోదావరి తీరంలో నిర్మాణంలో ఉన్న వైకుంఠధామాన్ని ఆధునిక సౌకర్యాలతో పుష్కరాల లోపు పూర్తిచేయాలని ఆయన అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చెన్నూరు తీరంలోని పలుగుల రోడ్డును ఆధునికరించి రెండవ పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రసిద్ధిగాంచిన కోటిలింగాల క్షేత్రం, నారాయణపూర్ సమీపంలో పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఉత్తర వాహిని ముగింపు ప్రాంతమైన పారుపల్లి కాలభైరవ స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి, భక్తుల కోసం శాశ్వత వసతి మండపాలు, రహదారి సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఇటీవల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, నిన్న మరణించిన గురుకుల విద్యార్థిని ఆత్మహత్య ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు ఏతం శివకృష్ణ, గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య, సీనియర్ నాయకులు జాడి తిరుపతి, మండల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మాణికర్వతు శంకర్, బీజేపీ నాయకులు షఫీవుద్దీన్, గడ్డం మల్లయ్య, ముత్యాల శ్రావణి, దాసరి రాజన్న, ప్రసాద్, గణేష్ సింగ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 340 కోట్ల స్కామ్‌పై కాట ఫైర్
## హరీష్ రావుకు కౌంటర్ అటాక్

2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని, 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆక్రమణలు చేస్తుంటే గడ్డి పీకుతుందా అని ఘాటుగా విమర్శించారు. చేసేది లంగా, దొంగ పనులు చేసి మళ్లీ "నన్నెవరు ఏమనొద్దు" అంటే ఎలా అని ప్రశ్నించారు. రూ.340 కోట్ల రాయితీని ఎగ్గొట్టారని ఆరోపించారు. 340 కోట్లకు సంబంధించిన కేసును చిన్నదిగా చూపించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. మా నియోజకవర్గ ప్రాంతాన్ని దోస్తే, దాస్తే మీకు చిన్నగా కనిపిస్తుందా అని హరీష్ రావుపై విమర్శలు ఎక్కుపెట్టారు. మరి అప్పుడు మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ అక్రమాల్లో మీ వాటా ఎంత ఉందని ప్రశ్నించారు. అమీన్పూర్, బొల్లారం, రామేశ్వరం బండ గ్రామాల్లో పక్క సర్వే నంబర్లు దోచుకున్నారని ఆరోపించారు. పోచారం లో 62, 64, 65 సర్వే నంబర్లలో 5 ఎకరాల్లో వంద ఇండ్లు కట్టి వంద కోట్లు దోచుకున్నారని విమర్శించారు. వందల కోట్ల దోపిడీలో హరీష్ రావుకు ఎంత ముట్టిందని ప్రశ్నించారు. గూడెం సోదరులను సుద్దపూసలుగా వెనకేసుకొస్తున్నారా అంటూ తీవ్రంగా విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే పోచారం 62 సర్వే నంబర్ వద్దకు రావాలని సవాల్ విసిరారు. రామేశ్వరం బండ, ఇంద్రేశం లో సర్వే నంబర్ 453లో రూ.90 కోట్ల భారీ కుంభకోణానికి మహిపాల్ రెడ్డి కారణం కాదా అని ప్రశ్నించారు. అలాగే పాటి గ్రామంలో మహిపాల్ రెడ్డి మేనల్లుడు జంగారెడ్డి 32 ఎకరాలు కబ్జా చేయలేదా అని విమర్శించారు. ఆనంద్ నగర్‌లో రైతుల నుండి బలవంతంగా భూములు తీసుకుని రిజిస్ట్రేషన్లు చేయలేదా అని ప్రశ్నించారు. ఈ గూడెం సోదరులు చేసిన అక్రమాలకు ఇండ్లలో కంటే జైల్లోనే ఎక్కువ కాలం గడిపేవారని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయ కక్షలు లేవని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అవినీతి చేస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. అరుట్లలో కూడా క్రషర్లలో అనేక అక్రమాలు జరిగాయని అన్నారు.

# మానవత్వం చాటుకున్న మైనారిటీలు
## గోమాత ప్రసవానికి సహకారం

**ఖానాపూర్ :)** ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఒక ఆవు ప్రసవించడానికి ఇబ్బందులు కలుగుతున్న పరిస్థితిని గమనించారు ఈ విషయాన్ని కొంతమంది మైనార్టీలు స్థానిక పట్టణ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా కు సమాచారం అందించడంతో పశుసంవర్ధ శాఖకు సంబంధించిన 1962 కు కాల్ చేశారు అయితే పట్టణంలో డాక్టర్ అందుబాటులో లేని కారణంగా వెటర్నరీ అసిస్టెంట్ రమణ గోపాలమిత్ర సంబంధించిన గడ్డి సుధీర్ లకు సమాచారం అందివ్వడంతో స్పందించి విద్యానగర్ కాలనీకి విచ్చేసి ఆవు పడుతున్న వేదనను గమనించారు వెంటనే పలువురు యువకులతో కలిసి ఆవును ప్రసూతి అయ్యేవిధంగాపలు చికిత్సలు జరిపి సుమారు మూడు గంటల పాటు ప్రయత్నించి చివరకు చనిపోయిన ఆవు దూడను వెలికి తీసి, తల్లి ఆవు కు చికిత్స అనంతరం ఆఆవు యజమానికి అప్పగించినట్లు ప్రకటనలో తెలిపారు ఆవు ఆదివారం మధ్యాహ్నం నుంచే ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వాట్సాప్ లో పెట్టిన ఎవరు సహకరించలేదని అనవసర విషయాలకు రాజకీయాలు పురిగొల్పి ఆందోళన చేయడం తప్ప ఇలాంటి సందర్భాల్లో యువత ముందుకు రాకపోవడం బాధాకరమని షౌకత్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు కుల మతాల కతీతంగా మానవత్వంగా మెలగాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఆర్మీ రిటైర్డ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా అన్నారు



# ఒక మధ్య తరగతి అమ్మాయి ఆకాశమే హద్దుగా విజయం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి 30 మార్చి:** ఖమ్మంనగరంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ తన మధ్యతరగతి కుటుంబం సమేతంగా నివాసం ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలు అనే భావన లేకుండా చదివించడం జరిగింది. అదే పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని, పేదరికం చదువుకు అడ్డుకాదని ఖమ్మం నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగ రమ్య నిరూపించింది. అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, బెంగళూరు స్థాయిలో తన సత్తా చాటింది. తద్వారా తన తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించి, ఖమ్మం జిల్లా పేరు మారుమోగేలా చేసింది. అఖిల నాగ రమ్య నగరంలోని,మామిళ్ళగూడెంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ - శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె, వీరిది ఒక మధ్య తరగతి కుటుంబం, ఉన్న దాంట్లోనే సర్దుకుంటూ, నగేష్ తన ఇద్దరు కుమార్తెలను, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, సంకల్పించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో అఖిల ను, మామిళ్ళగూడెం లోని,మౌంట్ ఫోర్ట్ స్కూల్లో చేర్పించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన అఖిల, పదవ తరగతిలో 9.5 జి.పి.ఏ (సుమారు 960 పైగా మార్కులు) సాధించి, పాఠశాల టాపర్‌గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అఖిల, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9.5 జి.పి.ఏ తో అగ్రస్థానంలో నిలిచింది. చదువుపై ఆమెకున్న అంకితభావాన్ని గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమెను గుంటూరులోని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగుళూరు లో జరిగిన




గౌరవప్రదమైన వేదికపై ప్రశంసలు అందుకుంది. తల్లిదండ్రుల కష్టం నా విజయ రహస్యం, అంటూ, ఈ సందర్భంగా అఖిల నాగ రమ్య ఉద్వేగంతో మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తన తల్లిదండ్రుల నిరంతర శ్రమ అని, పేర్కొన్నారు. మా నాన్న పడే కష్టం, మా అమ్మ ఇచ్చే ప్రోత్సాహం నన్ను,ఈ స్థాయికి చేర్చాయి. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, నేను ఈరోజు బెంగుళూరు స్థాయిలో గుర్తింపు పొందడం కేవలం నా తల్లిదండ్రుల త్యాగమే. వారికి నా విజయం అంకితం అని ఆనంద బాష్పాలతో తెలియజేసింది. సమాజానికి స్ఫూర్తి. బెంగుళూరు స్థాయిలో ప్రతిభ చాటడం ద్వారా అఖిల నాగ రమ్య ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సంకల్పం ఉంటే ఎంతటి కష్టాన్నైనా అధిగమించి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది. అఖిల సాధించిన ఈ ఘనత పట్ల,తన చెల్లెలు అయిన యువ నాగ శ్రీ కూడా,గుంటూరు లో చార్టెడ్ అకౌంట్ కోర్సులో విద్యను అభ్యసించడం, అక్క బాటలోనే చెల్లె కూడా అంటూ,స్థానికులు, ఉపాధ్యాయులు,ఆమె బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ,శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



**క్రైమ్ మిర్రర్ , పాలకీడు:** ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన 42% రిజర్వేషన్ హామీని తక్షణం అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ కింద. ప్రత్యేక నిధులు కేటాయించాలని, అలాగే బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని నక్క శ్రీనివాస్ సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశ నెలకొందన్నారు. బీసీలు రాష్ట్రంలో గణనీయమైన శాతాన్ని కలిగి ఉన్నప్పటికీ, వారికి తగిన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో ఆలస్యం కారణంగా బీసీ విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రాబోయే ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికలకు ముందే బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలి, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి, అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అరూర్ సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు కోతలు

**-ఎండిపోతున్న పైరు**

**-లబోదిబో అంటున్న రైతన్నలు**

**-కోతలు లేకుండా నాణ్యమైన కరెంట్ అందించాలి**

**-కూచిమల్ల నాగేష్, సన్నకారు రైతు**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో కరెంటు కోతలతో నీరు లేక అల్లాడిపోతున్న వరి పంటలు లబోదిబో అంటున్న రైతన్నలు,వెలువర్తి గ్రామంలో కొంత భాగం అరూర్ సబ్ స్టేషన్ పరిధిలో ఉండడం వలన ఆ ఫీల్డర్ కు సంబంధించిన అధికారులు సమయానికి కరెంటు ఇవ్వకుండా కోతలు పెడుతూ వెలువర్తి ఫీల్డర్ పై చిన్నచూపు చూస్తున్నారని గ్రామానికి చెందిన రైతు కూచిమల్ల నాగేష్ ఆవేదన వ్యక్తం చేశారు.వెలువర్తి గ్రామ సబ్ స్టేషన్ లో సమయానికి కరెంటు ఇస్తున్నారని,అరూర్ సబ్ స్టేషన్ పరిధి అధికారులు మాత్రం కరెంటు కోతలు పెడుతున్నారని ఒకే గ్రామంలో రెండు రకాల విద్యుత్ సరఫరా ఉండడం వలన కొంతమంది రైతులకు నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతిరోజు పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిపివేయడం వలన పారిన మడే పారుతూ చివరి మడికి నీరు అందక పైరు ఎండిపోతుందని, ఆరుగాలం కష్టపడి చివరికి విద్యుత్ అధికారుల వలన నష్టం జరుగుతుందని రైతులు కంటతడి పెడుతున్నారు. అరూర్ సబ్ స్టేషన్ పరిధి విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని నాణ్యమైన కరెంటు అందించాలని రైతన్నలుపైఅధికారులను కోరుతున్నారు. లేనియెడల వెలువర్తి గ్రామానికి చెందిన రైతులు అరూర్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.



# అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభం

**- సూరారం గ్రామానికి చెందిన బాలిక కు మొదటి వ్యాక్సిన్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి మహాదేవపూర్ మండల పరిధిలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశానుసారంగా మెడికల్ ఆఫీసర్ వైద్యురాలు డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో హెచ్ పి వి వాక్సినేషన్ ప్రారంభించడం జరిగింది. ఇ సందర్భంగా సూరారం గ్రామానికి చెందిన గాదె శ్రీ షాలిని తండ్రి శ్రీనివాస్ బాలిక కు వ్యాక్సిన్ వేయడం జరిగింది. చేయడం జరిగినది. ఇ సందర్భంగా డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల భవిష్యత్తులో రాబోయే క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. ముఖ్యంగా యుక్త వయసులోనే వేసినట్లయితే దీని ఫలితం మంచిగా అధికంగా ఉంటుంది అని 14 సంవత్సరాలు నిండిన బాలికలు అనగా 07/03/2011 నుండి 08/03/2012 వరకు మధ్యలో జన్మించిన వారు వేసుకోవడం అనివార్యమని అన్నారు. కావున ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకొంటూ మీ పాపాయిలకు బంగారు భవిష్యత్తును ప్రసాదించి వారిని ఆరోగ్య మరియు శక్తి వంతమైన మహిళగా చేయవలసిన బాధ్యత మీ పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా జగదీష్ ఖన్నా, సోనాజీ, లక్ష్మి, సత్యనారాయణ, నర్సింగ్ ఆఫీసర్ స్వప్న, ఎ ఎన్ ఎం లు సుజాత, పద్మాదేవి బ్యూల, కనక దుర్గ, శైలజ, స్వరూప రాణి, శ్రీలత, ఆది లక్ష్మి, లావణ్య, శ్రీదేవి లు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలో జరిగిన ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా 12వ మహాసభల్లో ప్రతినిధులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఆఫీస్ బేరర్స్ గా ఏ ఎస్ కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, నందిగామ కృష్ణ మార్తి కొండలరావు, నోముల పుల్లయ్య, ఏ సనందరావు, కుందనపల్లి నరేందర్, వంకాయల చరణ్, షేక్ ఇమామ్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కమిటీ సభ్యులుగా దేగల వెంకటేశ్వర్లు, గుండమల్ల ఉపేందర్, కందెసత్యం,రజిని, కృష్ణవేణి,కంకణాల గోపాలరావు, డి పాపా చారి ఏ లింగయ్య బి జ్యోతి వీరబాబు కే ఉపేందర్ ఏ వెంకటేష్ కాటయ్య గాదె వెంకటేశ్వర్లు సువార్త చెరుకుమల్లి వెంకటేశ్వర్లు వి మల్లయ్య ఇమామ్ తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోగా మిగతా కొన్ని కోఆప్షన్ ఉంచడం జరిగింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 900 ఓట్లకు పైగా మెజారిటీ వచ్చిన ముదిగొండ గ్రామ సర్పంచ్ కె ఉపేందర్ ప్రజానాట్యమండలి ఉద్యమంలో పని చేస్తూ విజయాన్ని సాధించడం పట్ల అభినందిస్తూ మహాసభలో వారికి అభినందనగా కళాకారుల కండువాను కప్పి రైతు సంఘం రాష్ట్ర నేత నున్న నాగేశ్వరరావు ప్రజానాట్యమండలి సీనియర్ నేత దేవేంద్ర రౌతు రవి మరియు రాష్ట్ర జిల్లా నాయకత్వం శు భాకాంక్షలు తెలిపారు





## ఉత్తమ ఉపాధ్యాయుడు ఆదర్శప్రాయుడు పోగులకొండ సీతారామశాస్త్రి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన పోగులకొండ సీతారామశాస్త్రి వయసు 89 సంవత్సరాలు 1938 వ సంవత్సరంలో హనుమాళ్ల శాస్త్రి నర్సుబాయమ్మ దంపతులకు మొదటి సంతానంసీతారామశాస్త్రికి నలుగురు తమ్ముళ్లు ముగ్గురు చెల్లెళ్లుసీతారామశాస్త్రి భార్య పేరు భారతి వీరికి ముగ్గురు కూతుళ్లు రామడుగు సంధ్యారాణి అల్లుడు సీతారామ శర్మ నందిభట్ల లక్ష్మి అల్లుడు వెంకటశర్మ పాలెపు పద్మ అల్లుడు విశ్వనాథ శర్మ ఒక కొడుకు పోగులకొండ రామకృష్ణ అనారోగ్యంతో చనిపోయాడు సీతారామశాస్త్రి ఎంఏ, బీఈడీ చదివి 1960 సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొంది మొట్టమొదటిసారిగా గుర్రపోడు మండలం ముల్కలపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశారు.ఆ తరువాత నేరేడుచర్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేశారు. నేరేడుచర్ల మండలం పెంచికల దీన్నే ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు 1986 సంవత్సరంలో ఉత్తమఉపాధ్యాయుడు అవార్డు ప్రభుత్వం నుండి పొందారు, తరువాత వలిగొండ ఉన్నత పాఠశాలలో రెండుసార్లుఉపాధ్యాయుడిగా పని చేశారు. తరువాత శ్యామల భాయ్,సిరిపురం పేరేపల్లి,తంగడపల్లి మల్లేపల్లి,మొగిలి పాక,వెల్వర్తి పాఠశాలలో పనిచేశారు చివరిగా పెంచికల దీన్నే ఉన్నత పాఠశాలలో 1993 వ సంవత్సరంలో పదవి విరమణ పొందినారు సీతారామశాస్త్రి వద్ద విద్యనభ్యసించిన వారందరూ ప్రస్తుతం ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారు,ప్రస్తుతం వలిగొండ మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ కూడా శిష్యుడే పదవి విరమణ పొందిన తరువాత వెలువర్తి గ్రామంలో నివసిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వెల్వర్తిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది.

## గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**చౌటుప్పల్,మార్చి 30,క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ. 5లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతోనే గ్రామాల్లో అభివృద్ధి పుంజుకుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్‌లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, గ్రామస్తులు ఊదరి లింగయ్య, దాసర్ల లింగయ్య, పగిళ్ళ అమర్ నాద్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి.

### సిపిఐ(ఎం) నేలకొండపల్లి మండల కమిటీ డిమాండ్

### తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** యాసంగి సీజన్ పంట ఉత్పత్తులు రైతుకు చేతికి అందుతున్న సమయంలో తక్షణమే ప్రభుత్వం స్పందించి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సిపిఐ(ఎం) నెలకొండపల్లిమండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులకు ధాన్యం మొక్కజొన్న పంట ఉత్పత్తులు చేతికందిన సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక దళారులకు అమ్ముకొని తీవ్రంగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న ఎకరానికి 25 కుంటాల పరిమితి అనే నిబంధనను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తగిన మద్దతు ధరలను చెల్లించాలన్నారు. అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దళారుల నుండి మోసపోకుండా తగిన మద్దతు ధరలతో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ కు అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు కట్టెకోల వెంకటేశ్వర్లు దుగ్గి వెంకటేశ్వర్లు భూక్య కృష్ణ ఎడ్ల తిరుపతిరావు ఇంటూరి అశోక్ దుగ్గి నరసింహారావు పెద్దిరాజు నరసయ్య బలుసు ప్రమీల రాసాల నవీన్ ఎలమద్ది లెనిన్ పెదపాక మల్లేశ్వరరావు కాల్వ కోటేశ్వరరావు పొన్నం శివరాజు పాపినేని బాబు నున్న మధుసూదన్ ఎస్.కె మహిముద్ తెల్లమేకల శేషుబాబు గురజాల వెంకటేశ్వర్లు గురజాల ఉపేందర్ రావ్ దేగల హరిప్రసాద్ నెల్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధన కోసం విద్యుత్ ఉద్యోగుల ధర్నా



**చౌటుప్పల్,మార్చి 30, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్ల సాధన కోసం డివిజన్ ఆఫీస్ ఆవరణలో జాక్ చైర్మన్ ఎస్ విజయ్, కన్వీనర్ ఈ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆర్టిజన్‌లందరికీ రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ఏపీ ఎస్ ఈ బి రూల్స్ రూల్స్ వర్తింపజేయాలన్నారు. ఆర్టిజన్‌లుగా గుర్తించబడని 136 మంది సొసైటీ ఉద్యోగులు వెంటనే ఆర్టిజన్‌లుగా గుర్తించాలినీ డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రైవేట్ బిల్లు కలెక్టర్లు, పిసిఏ లు లు, కంప్యూటర్ ఆపరేటర్లు లను ,ఎస్పిఎం లలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే ఆర్టిజన్‌లుగా గుర్తించాలన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖలోని అన్ని యూనియన్లు సంపూర్ణ మద్దతు ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ నుండి మీర్జా షకీల్ బేగ్ ,టి.ఆర్. వి.కె.ఎస్ యూనియన్ నుండి వి. వెంకన్న , బీసీ అసోసియేషన్ నుండి జె. వెంకటేశం , ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ తరపున బోయ మల్లేష్, సూర్యనారాయణ , బిక్షపతి, మైనారిటీ అసోసియేషన్ నుండి ఎండి జాంగిర్ లు పాల్గొని వారి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌట ుప్పల్ డివిజన్ ఆర్టిజన్లు వెంకటేశ్వర, మహేష్, వెంకన్న, శ్రీనివాసు, లక్ష్మయ్య, అంజయ్య, ధనుంజయ్, దేవేందర్, విజయ్, కృష్ణవేణి, అనిత తదితర ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపినగర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కుస్తీ పోటీలు...

**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు.

## చౌటుప్పల్ లో బీసీ హాస్టల్ ను త్వరగా ప్రారంభించాలి

**చౌటుప్పల్,మార్చి 30,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ బీసీ హాస్టల్ ను వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగళ్ల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బిసి హాస్టల్ ను సందర్శించి వారు మాట్లాడుతూ...గతంలో చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ఉండేదనీ దానిని మూసివేయడంతో విద్యార్థులకు విద్యాపరంగా నష్టం జరిగిందన్నారు.మళ్లీ విద్యార్థుల సౌలభ్యం కోసం తిరిగి పునరావృతం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల నుంచి వచ్చే పేద విద్యార్థులు చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ లేకపోవడంతో చాలామంది విద్యార్థులకు సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు లేని విద్యార్థులు చదువుకోవాలంటే విద్యకు దూరమయ్యే పరిస్థితిలో ఉన్నారన్నారు. కాబట్టి చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో చౌటుప్పల్ మండలంలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేయకపోతే విద్యార్థులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.



## కనకదుర్గ అమ్మవారి దేవాలయ హుండీ లెక్కింపు

**రూ. 1,53,510 లు ఆదాయం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. గత ఏడాది మార్చి 29 నుండి ఇప్పటివరకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 1,53,510 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు సమక్షంలో... ఎండోమెంట్ జిల్లా అధికారి చింతల పూర్ణచంద్రారెడ్డి పర్యవేక్షణలో ఈ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు ఎరుపుల పరమేష్, కోనేటి ఎల్లయ్య, బొబ్బల సందీప రామ్ రెడ్డి, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, నాగిళ్ళ సుధాకర్, గాలి యాదమ్మ లింగయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, అర్చకులు గోవింద్ మిశ్రా, జిపిఓ ముజీఫ్ రహమాన్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ పి రమాదేవి, భక్తులు రేగొండ వేణుమాధవ్, దోర్నాల మంజుల, చందా నాగలక్ష్మి, స్వప్న, మిట్టపల్లి జ్యోతి, పుష్ప, రజిత, సునీత, దీపారాణి, గురిజ పద్మ, అక్షిత తదితరులు పాల్గొన్నారు.ద

## మున్సిపాలిటీ బకాయిలు చెల్లించని కంపెనీ జప్తు

**-మున్సిపల్ కమిషనర్ జీ వెంకట్రాంరెడ్డి**

**చౌటుప్పల్, మార్చి 30, క్రైమ్ మిర్రర్:** పట్టణ అభివృద్ధి పనులకు ఆస్తి పన్నులే ప్రధాన వనరులని, పన్నులు చెల్లించని పక్షంలో ఎంతటి సంస్థల పైన నైనా కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని డిస్కవరీ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను మున్సిపల్ అధికారులు శనివారం జప్తు చేశారు.2024-25 అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న భారీ బకాయిల వసూలు కోసం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం..సదరు కంపెనీ గత రెండు సంవత్సరాలుగా ₹6,42,740 ఆస్తి పన్ను బకాయి పడింది. గతంలోనే ఈ కంపెనీ యాజమాన్యానికి పలుమార్లు రెడ్ నోటీసులు, షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో చట్టపరమైన జప్తు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వివరించారు. సోమవారం ఆర్థిక సంవత్సరం చివరి దినం కావడంతో, మొండి బకాయిల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ జప్తు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ సలీం, బిల్ కలెక్టర్ అంజయ్య,మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి పనులకు ఆస్తి పన్నులే ప్రధాన వనరులని, పన్నులు చెల్లించని పక్షంలో ఎంతటి సంస్థలపైనైనా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక.. 'గాయత్రీ' క్షేత్రం!





**45 ఏళ్ల క్రితం ఆచార్య రంగ రామానుజయ వేసిన ఆధ్యాత్మిక బీజం**

**900 గజాల భూమి దానం.. ఏడుగురు దేవతామూర్తుల ప్రతిష్ఠ**

**ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ 'సంకల్పం'**

**సామాజిక బాధ్యతలోనూ ముందడుగు.. యువతకు ఉచిత శిక్షణ**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** ఓం భూర్భువస్సువః.." అని పలికే గాయత్రీ మంత్రం విశ్వశక్తికి మూలం. ఆ శబ్ద తరంగాలు ఎక్కడ ప్రతిధ్వనిస్తాయో అక్కడ అజ్ఞానం తొలగి విజ్ఞానం వికసిస్తుంది. సరిగ్గా 45 ఏళ్ల క్రితం, మైలార్‌దేవ్ పల్లిలోని చెల్క బావి వినాయక్ నగర్ ప్రాంతంలో అటువంటి ఒక ఆధ్యాత్మిక బీజాన్ని నాటారు కీర్తిశేషులు ఆచార్య రంగ రామానుజయ . నేడు ఆ విత్తనం ఒక మహావృక్షమై, భక్తుల పాలిట కల్పవృక్షంగా మారుతోంది. సాధారణంగా మనుషులు ఆస్తులను కూడబెట్టుకోవాలని చూస్తారు. కానీ, రంగ రామానుజయ భవిష్యత్ తరాల కోసం ఆధ్యాత్మిక సంపదను మిగిల్చాలని తపించారు. సుమారు 900 గజాల తన సొంత భూమిని దైవకార్యానికి ధారపోసి, అక్కడ గాయత్రీ మాత దేవాలయాన్ని నిర్మించారు. కేవలం గాయత్రీ మాతే కాకుండా.. సకల విద్యల అధిదేవత సరస్వతి, ఐశ్వర్య ప్రదాయిని లక్ష్మి, జగన్నాటక సూత్రధారి కృష్ణుడు, బ్రహ్మ, శివుడు మరియు నారదుల విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించి, ఈ క్షేత్రాన్ని ఒక సంపూర్ణ దైవ నిలయంగా తీర్చిదిద్దారు. 1992లో ఆయన భౌతికంగా మనల్ని విడిచి వెళ్లినా, ఆయన ప్రతిష్ఠించిన విగ్రహాలలో భక్తులు నేటికీ ఆయన ఆశయాలను చూసుకుంటున్నారు.గాయత్రీ మాత అంటే కేవలం ఒక దేవత మాత్రమే కాదు, ఆమె 'వేదమాత'. బుద్ధిని ప్రేరేపించే శక్తి. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కరువైన వేళ, గాయత్రీ మాత సన్నిధి భక్తులకు కొండంత అండగా నిలుస్తోంది.మనిషిని మనీషిగా మార్చే శక్తి ఒక్క జ్ఞానానికే ఉంది, ఆ జ్ఞానాన్ని ప్రసాదించే తల్లి ఈ గాయత్రీ మాత. మంచి కార్యానికి చేయూతనివ్వడం భగవంతుడికి ఇచ్చే అతిపెద్ద నైవేద్యం. గాయత్రీ మాత ఆలయ పునరుద్ధరణకు, అభివృద్ధికి దాతలు తమ వంతు సహకారం అందించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. మీ చిన్న సహాయం రాబోయే తరాలకు ఒక గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందిస్తుంది అన్నారు. దేవాలయం అంటే కేవలం ప్రార్థనా మందిరం మాత్రమే కాదు, అది ఒక క్రమశిక్షణను నేర్పే కేంద్రం అని ఈ కమిటీ నిరూపిస్తోంది. ప్రధాన కార్యదర్శి ఉమ్ముల రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యువతకు ఉచిత కరాటే, శిక్షణ ఇస్తున్నారు. యువత సన్మార్గంలో నడిచేలా, శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పొందేలా ఈ శిక్షణ సాగుతోంది అదే విధంగా ఆత్మవిశ్వాసాన్ని, మానసిక ధైర్యాన్ని నింపేందుకు ఆలయ ప్రాంగణంలో నిత్యం హనుమాన్ చాలీసా పారాయణం చేయిస్తున్నారు. నూతన కార్యవర్గం : సంఘం మహేష్ (అధ్యక్షులు), పోసబోయిన సాయి యాదవ్, వదునాల మహేష్ (ఉపాధ్యక్షులు), ఉమ్ముల రామాంజనేయులు (ప్రధాన కార్యదర్శి), తూర్పు శివ రెడ్డి, అన్వాడ ఆనంద్ యాదవ్, రాయికంటి సుభాష్ (సహాయ కార్యదర్శులు), వద్దునాల రాజు (కోశాధికారి), ఏముల శివ, ఎస్. సురేష్, జి. అంజయ్య, వై. నరహరి, బుచ్చయ్య, రాజు, నగేష్ (సలహాదారులు) మరియు కార్యవర్గ సభ్యుల బృందం ఈ పవిత్ర కార్యంలో పాలుపంచు కుంటు న్నారు.ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నూతన కమిటీ సభ్యులు కోరుతున్నారు. మహోన్నత ఆశయంతో ప్రారంభమైన ఈ దేవాలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# వలిగొండ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం

**చౌటుప్పల్, మార్చి 30, క్రైమ్ మిర్రర్ :** పట్టణ ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వలిగొండ రోడ్డు అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేస్తామని చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ పేర్కొన్నారు. గత కొంతకాలంగా వలిగొండ రోడ్డు గుంతలతో అస్తవ్యస్తంగా మారి, వాహనదారులు,స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోడ్డు మరమ్మతు పనులు ప్యాచ్ వర్క్ చేపట్టి, రాకపోకలకు అనువుగా సవ్యంగా చేయించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ ఇంజనీర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. సాంకేతిక ఆటంకాలను త్వరితగతిన పరిష్కరించి శాశ్వత రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్నచిన్న అడ్డంకులను తొలగించి, సాధ్యమైనంత త్వరగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. నగర ప్రజల సౌలభ్యం కోసం మున్సిపల్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని, అభివృద్ధి పనుల్లో ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి జిల్లా, మార్చి 30, క్రైమ్ మిర్రర్ :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 30 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ శాఖ 25, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2, హౌసింగ్ 2,మున్సిపాలిటీ ఒక్కటి చొప్పున ప్రజావాణికి వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి ,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిఐటీయు ఆధ్వర్యంలో రాస్తారోకో

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళే ఆశా వర్కర్ల పై సర్కారు నిర్బంధాన్ని నిరసిస్తూ చిట్యాల లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.చిట్యాల పట్టణ కేంద్రంలోని భువనగిరి రోడ్డు పై సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిపిన ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయ్యన్న, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ లు హాజరై మాట్లాడారు.చలో హైదరాబాద్ కార్యక్రమానికి ముందుగా అనుమతి ఇచ్చిన ప్రభుత్వం తర్వాత ఆశా వర్కర్ల ఇండ్ల వద్దకు వెళ్ళి ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.అరకొర వేతనాలతో పని చేస్తున్న ఆశా వర్కర్ల మీద అదనపు పనులు చెబుతూ వారిచే వెట్టిచాకిరి చేపిస్తున్నారని విమర్శించారు.అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని అన్నారు.ఆశా వర్కర్లకు కనీస వేతనం పద్దెనిమిది వేల రూపాయలు అందించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నార్కట్ పల్లి మండల కన్వీనర్ బొబ్బల అరుణ జ్యోతి, ఆశా వర్కర్ల సంఘం చిట్యాల, నార్కట్ పల్లి మండల నాయకులు లక్ష్మి,నీరజ,పద్మ, వాణి, గుత్తా సరిత, వేముల అరుణ, నీలమ్మ, రేణుక,శైలజ, జయమ్మ,శోభ తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాము

**-రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి**

**యాదాద్రి జిల్లా, మార్చి 30,క్రైమ్ మిర్రర్ :** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఇందుగా వివిధ సంఘాల నాయకుల ద్వారా వారి తెలియజేసిన సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక పండుగ వాతావరణంలో జిల్లాలో నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 5 న బాబు జగ్ జీవన్ రామ్ జయంతి ,ఏప్రిల్ -11న జ్యోతిబా పూలే ,ఏప్రిల్ -14 డా,,బి. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున వివిధ శాఖల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు అందరి సహకారంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు




కలెక్టర్ తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్య చర్యలు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుల, మత బేధం లేకుండా అన్ని కులాల నాయకులు ఈ ఉత్సవాల్లో పాల్గొని విజయంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి సాహితీ, భువనగిరి డీఎస్పీ రవీందర్,ట్రాఫిక్ డీఎస్పీ ప్రభాకర్ రెడ్డి,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాం సుందర్, వివిధ సంఘాల నాయకులు , ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల్లో వ్యర్థాల డంపింగ్‌పై ఆగ్రహం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 30:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని ముచ్చర్ల గ్రామంలో వ్యవసాయ భూముల్లో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను డంపింగ్ చేయడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముచ్చర్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు తాలుక సుధాకర్ ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. సోమవారం ముచ్చర్ల గ్రామ శివారులోని 98 సర్వే నంబర్ పరిధిలో, ఎల్లాపూర్‌కు వెళ్లే రహదారి పక్కన సెప్టిక్ ట్యాంక్ నిర్వాహకులు వ్యర్థాలను పారబోశారు. దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం జనసంచారం ఉండే ఈ మార్గంలో దుర్వాసన వ్యాపించి ప్రయాణికులు, రైతులు అసహనానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ఇంకా ఈ వ్యర్థాలు సమీపంలోని పెద్ద చెరువులోకి చేరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే స్థానిక ప్రజలు ఆందోళనలకు దిగాల్సి వస్తుందని సుధాకర్ హెచ్చరించారు.




# జనగణన కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలి

**-డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి..**

**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**చౌటుప్పల్, మార్చి 30, క్రైమ్ మిర్రర్:** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాట్లాడుతూ.. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. చార్జెస్ మండలాల వారీగా ఎన్యుమరేటర్లు,



సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, 300 ఇళ్లకు / 750-800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించాలని, ఎన్యుమరేటర్ బ్లాక్/ హౌస్ లిస్టింగ్ బ్లాక్ తయారు చేయాలని, క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ.. జిల్లాలో జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి జయమ్మ, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యరగండ్లపల్లిలో వైభవంగా ముగిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో, గత ఐదు రోజులుగా అత్యంత వేడుకగా జరుగుతున్న, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు సోమవారం నాటి రథోత్సవంతో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా, గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గామ ప్రజలందరి సహకారంతో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు కనులపండువగా జరిగాయని సర్పంచ్ సంతోష్ యాదవ్ అన్నారు. ఈ నెల 26న ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 29 ఆదివారం రోజున రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు, అత్యంత వైభవంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. నేడు ఉదయం 7 గంటలకు స్వామి వారి రథోత్సవం అట్టహాసంగా సాగిందన్నారు. రథోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన కమిటీ, గ్రామ ప్రజలు అహర్నిశలు శ్రమించి, ఈ వేడుకలను విజయవంతం చేశారని, సర్పంచ్



సంతోష్ యాదవ్ వారిని కొనియాడారు. స్వామి వారి కృపతో గ్రామమంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మంచన హరిబాబు శర్మ, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన సదస్సు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నిత్య జీవితంలో మనం ఉపయోగించే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కొత్తగూడెం జిల్లాపర్యావరణ ఇంజినీర్ బి.రవీందర్ అన్నారు.సోమవారం నాడు ఎస్ ఆర్ &బి జి ఎన్ ఆర్ కళాశాలలో ఐ.క్యూ.ఏ.సి- ఎకో క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లోభాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. “సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్“ అనే అంశంపై పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను విద్యార్థులకు వివరించారు, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టం జరుగుతుందని తెలిపారు.తృతీయ ప్రపంచ దేశాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు నిత్య జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు ప్రత్యామ్నాయ మార్గాలను విపులీకరించారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ లో సామాజిక బాధ్యత తో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్




పైన సి హెచ్ అజయ్ కుమార్ ఎ.ఇ.ఇ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ శ్రీమతి డా. యం. సునంద ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ శ్రీమతి ఇంద్రాణి వివిధ విభాగాల అధ్యాపకులు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన సిపిఎం జిల్లా కమిటీ ప్రతినిధి బృందం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లాలో రబీ సీజన్లో 2.46 లక్షల ఎకరాల్లో వరి, 1.70 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేశారు. గత 20 రోజులుగా పంటల నూర్పిడి కోతలు జరుగుతున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు మద్దతు ధరలు పొందక కారు చౌకగా అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనిని ఆసరా చేసుకొని మధ్య దళారీలు, మిల్లరళ్లు రైతుల శ్రమను దోపిడీ చేస్తున్నారు. ధాన్యం క్వింటాలుకు 900 నుండి 1000 రూపాయలు మొక్కజొన్న క్వింటాలుకు 800 రూపాయలు రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐఎం ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈరోజు సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల వినతిపత్రం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ బృందం విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. సీపీఎం జిల్లా ప్రతినిధి బృందం లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి లు ఉన్నారు. ఆ విజ్ఞాపన పత్రంలో రైతుల ఎదుర్కొంటున్న వరి, మొక్కజొన్న పంటల అమ్మకాలను ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ను ప్రతినిధి బృందం కోరింది.



**ఈ వినతి పత్రం లోని ప్రధాన డిమాండ్స్..**

వరి మొక్కజొన్న పంటలను వెంటనే ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరలకే మొత్తం పంటను కొనుగోలు చేయాలని, మొక్కజొన్న ఎకరాకు 50-60 కింటాళ్ళు దిగుమతి ఉన్నందున 27 క్వింటాళ్ల పరిమితిని ఎత్తివేయాలి, మొత్తం కొనాలి. నస్ రబీ కి కూడా అమలు చేయాలని, తగినన్ని గోనే సంచులు, పట్టాలు ట్రాన్స్పోర్టు కోసం లారీలు ఏర్పాటు చేయాలని, నెలలు తరబడి కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడే బాధలు నుండి విముక్తి కల్పించాలని కాటా వేశాక వెంటనే పట్టీలు ఇవ్వాలని పంట పర్యవేక్షణ బాధ్యత ప్రభుత్వం మే తీసుకోవాలని కాటా వేశాక వారం రోజుల్లో బోనస్ సహా డబ్బులు రైతుల అకౌంట్లో వెయ్యాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ ను కోరింది.



# మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఇటీవల కాలంలో రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హౌసింగ్ సొసైటీ దక్కించు కోగా ఈ ప్రాజెక్టు అనుకొని ఉన్న రిటైనింగ్ వాల్ పనులు ఈ వేసవి కాలం పూర్తి అయ్యే లోపు ముగించి రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కన ఏర్పాటు చేసే రహదారిని మరియు డ్రైనేజీ వ్యవస్థ ను అభివృద్ధి చేయవలసిందిగా ఈ రోజు గౌరవ కలెక్టర్ శ్రీ దురిశెట్టి అనుదీప్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి ఐతీ .విజయ్ కుమార్ , టిఎన్ జిఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ వల్లపు వెంకన్న, జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్,రాష్ట్ర కార్యదర్శి జెడ్ ఎస్ జైపాల్,ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఎం.ఆర్.ఓ కి వినతి

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** మండల కేంద్రంలో ఉన్న రెండు మీ సేవ కేంద్రాలు గత కొన్ని నెలలుగా సమయపాలన పాటించడం లేదని, సమయానికి సేవలు అందించని కేంద్రాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారికి (వీ=హా) బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమం భరత్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ... మండల కేంద్రంలో ఉన్న రెండు మీ సేవ కేంద్రాలు గత కొన్ని నెలలుగా సమయపాలన పాటించడం లేదని, సమయానికి సేవలు అందించని కేంద్రాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అయన ఆ వినతి పత్రంలో కోరారు. ఎప్పుడు చూసినా మూసి వేసి ఉంటున్నాయని, ఏ రోజు కూడా సమయపాలన పాటించడం లేదు అని వారికి ఇష్టం వచ్చిన సమయం అందుబాటులో ఉంటున్నారని మండలం పరిధిలోని గ్రామాల ప్రజలు ఉదయం నుంచే కేంద్రాలకు వెళ్లినా, ఆలస్యంగా ప్రారంభించడం లేదా సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఫిర్యాదు చేశారు. దీనివల్ల సాధారణ పనులు కూడా పూర్తవ్వడానికి ఎక్కువ సమయం పడుతోందని పేర్కొన్నారు.స్థానిక మీసేవ కేంద్రాల వల్ల ప్రజలకు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదు అన్నారు. అందువల్ల, సంబంధిత అధికారుల ద్వారా తనిఖీలు నిర్వహించి, సమయపాలన పాటించని కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే లైసెన్స్ రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అయన వెంట బిజెపి భారతీయ జనతా యువ నాయకులు పేరం విలేఖర్ మరియు గోపి, సతీష్, శివ ఉన్నారు.

# ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు అవాస్తవం

**మంచిర్యాలరూరల్ (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం జరిగిన సందర్భంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు అవాస్థాలు మాట్లాడి ప్రజలను పక్కదారి పట్టించే విధంగా మాటల గారడి చేశారని మేయర్ ధర్ని మధుకర్ అగ్రహించారు. ఇటీవల ప్రవేశపెట్టిన కార్పొరేషన్ బడ్జెట్లో ప్రజా సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలను విస్మరించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపించడం బాధాకరం. ఈఆరోపణలకు మేయర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎప్పుడూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తై బజార్ అంశాన్ని బడ్జెట్లో పొందుపరచకపోవడానికి కారణం అక్కడ వ్యాపారం చేసే బీద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడడమేనని తెలిపారు. బడ్జెట్లో చేర్చినట్లయితే మున్సిపల్ కార్పొరేషన్కు కొన్ని రుసుములు విధించాల్సి వచ్చే అవకాశం ఉందని, దీంతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని వివరించారు. అందుకే బజార్ నిర్వహణను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపరచలేదని చెప్పారు. కార్పొరేషన్ కార్యకలాపాల కోసం అవసరం అయ్యే జిరాక్స్ ల కోసం 12లక్షల50వేలు కేవలం అంచనా బడ్జెట్ మాత్రమేనని తెలిపారు. 202425 సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల 24 వేల వరకు మాత్రమే అవసరమైందని, గత ఏడాది చేసిన ఖర్చుల ఆధారంగా 202526 సంవత్సరానికి సుమారు రూ.12 లక్షల 10 వేల మేర ఖర్చు అయిందని. ఎన్నికల సమయంలో అవసరమైన పనులు,, సరఫరా ఏర్పాట్ల కోసం ఈ నిధులు వినియోగించబడినట్లు వివరించారు. అనవసర ఖర్చులు జరిగాయనే ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక నిధుల విషయంలో కూడా ప్రతిపక్షం చేస్తున్న వ్యాఖ్యలు అసత్యమని మేయర్ తెలిపారు. గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఎంత,వాటిని ఎక్కడ వినియోగించారో ప్రతిపక్ష నాయకులే ప్రజలకు వివరించాలని సవాలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పారదర్శకంగా పని చేస్తోందని,ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకే వినియోగిస్తామని అన్నారు. అదే సమయంలో పట్టణంలో కుక్కలు,కోతుల బెడద ఉందని ప్రతిపక్షం ఆరోపించింది. ఈసమస్య మంచిర్యాల కార్పొరేషన్కే పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. వీధికుక్కల నియంత్రణ, కోతుల సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఈసమస్యపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు ఉపశమనం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# అక్రమ టెండర్లు వేసి ప్రజాదానాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే దోచుకుంటున్నారు

**మంచిర్యాల, 30,** అక్రమ టెండర్లు వేసి ప్రజాదానాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే దోచుకుంటున్నారని, ప్రజా ధనాన్ని వృధా చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తు ఊరుకోదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అన్నారు. మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఇంటి వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజిత్ కుమార్ మాట్లాడుతూ, అక్రమ టెండర్లు వేసి ప్రజాధనాన్ని ఎమ్మెల్యే దోచుకుంటున్నారని ఆరోపించారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని వేంపల్లి ఇండస్ట్రియల్ పార్క్ పేరిట పెద్ద కుంభకోణానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. 13-07-2025 న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శంకుస్థాపన చేసిన సందర్భంగా హడావిడిగా పనులు చేపట్టారని తెలిపారు. సంవత్సరం తర్వాత అదే పనులకు 11-03-2026న 1.48 కోట్ల టెండర్లు పిలవడం అనుమానాస్పదమని అన్నారు. అక్రమ టెండర్లకు సహకరిస్తున్న అధికారులపై భవిష్యత్తులో చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. సుమారు 200 ఎకరాల దళిత, బీసీ భూములను తక్కువ ధరలకు బలవంతంగా సేకరించారని ఆరోపించారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించిన భూమిని తరువాత రెసిడెన్షియల్గా మార్చి డబ్బులు ఇచ్చిన వారికి కేటాయించే కుట్ర జరుగుతోందని తెలిపారు. ఐఇండస్ట్రియల్ పార్క్ పేరిట 500 కోట్ల



అవినీతి జరుగుతోందని, అదనంగా మున్సిపల్ కార్పొరేషన్లో 1.40 కోట్ల కుంభకోణం జరుగుతోందని అన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలో అధికార పార్టీ నాయకులు పూర్తిగా అవినీతిలో మునిగిపోయారని ఆరోపించారు. పూర్తి అయిన పనులకు మళ్లీ టెండర్లు పిలిచిన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో తప్పులు చేస్తున్న అధికారులకు భవిష్యత్తులో తిప్పలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్యే అవినీతికి సహకరించిన ప్రతి ఒక్క అధికారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీబీజీకే ఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలకు తక్షణ పరిష్కారం



**ఆసిఫాబాద్, 30** జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏం. డేవిడ్, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ హరిత మాట్లాడుతూ, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి, ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. కార్యక్రమంలో వచ్చే అర్జీలను అధికారులు స్వీకరించారు.

**ప్రధాన ప్రజా సమస్యలు**

అంగన్వాడి భవనం నిర్మాణం: తిర్యాని మండలం, ఎదులపాడ్ గ్రామ సర్పంచ్ మాడావి పార్వతి, చిన్న అరటి పల్లి గ్రామంలో భవనం నిర్మాణం కోసం. పింఛను బదిలీ: ఆసిఫాబాద్ పట్టణం, జన్నాపూర్ ఆర్.ఎస్.ఆర్ కాలనీ సెండే మోతీరాం, తన పింఛను జన్నాపూర్ కు బదిలీ చేయాలని. దివ్యాంగుల పింఛను మంజూరు: తిర్యాని మండలం, మొర్రి గూడ గ్రామం కట్మక హనుమంతరావు. పింఛను నిలుపుదల పునరుద్ధరణ: కాగజ్ నగర్, విజయనగర్ కాలనీ మహమ్మద్ ఖాజా. కారుణ్య నియామకం కింద ఉద్యోగం: మంచిర్యాల జిల్లా కేంద్రం గడిగోపుల మాన్విత్, తండ్రి మరణం కారణంగా. ల్యాప్టాప్ మంజూరు: కౌటాల మండలం, బాదం పల్లి గ్రామం కుమ్మరి సంస్కృతి, కాన్పూర్ ఐ.ఐ.టి ప్రథమ సంవత్సరం విద్యార్థి. భూమి పట్టా సవరణ: రెబ్బెన మండలం, తక్కల పల్లి గ్రామం టేకం బుజంగ్ రావు, 1 ఎకర భూమి తక్కువగా నమోదైన సమస్య. కలెక్టర్ హరిత, అధికారులను క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించమని స్పష్టం చేశారు.



# జైపూర్లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**"అరైవ్ అలైవ్ ఫేజ్-3"లో భాగంగా నిర్వహణ**

**జైపూర్ మార్చి 30 (క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్ ఫేజ్-3" కార్యక్రమంలో భాగంగా జైపూర్ సబ్డివిజన్ పోలీసులు సోమవారం దుబ్బపల్లి ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు, కంటి వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యువకులు, కార్మికులు, విద్యార్థులు ఈ అవగాహనను తమ గ్రామాలు, కాలనీలు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు చేరవేసే దూతలుగా మారాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్, సీట్బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు హెచ్చరించారు. రాత్రి వేళల్లో వాహనదారులు మరింత జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, పాదచారులను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, అందరి సహకారంతో రామగుండం కమిషనరేట్ను ప్రమాదరహిత ప్రాంతంగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ, ఎస్ఐ రాజశేఖర్ తదితర పోలీసులు పాల్గొన్నారు.

# వచ్చే ఆర్థిక సంవత్సరం లక్ష్యాలకు అనుగుణంగా రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి

**మంచిర్యాల, 30** సింగరేణిలో భూగర్భ గనులు, ఓపెన్కాస్ట్ ప్రాజెక్టులు కంటే ముందుగా ఉత్పత్తి లక్ష్యాలను సాధించి శ్రీరాంపూర్ ఏరియాకు ఎస్ఆర్పీ-1 గని ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునగంటి శ్రీనివాస్ తెలిపారు. 20262027 ఆర్థిక సంవత్సరంలో కూడా అదే ఒరవడి కొనసాగించేలా అనుసరించాల్సిన వ్యూహాలపై సోమవారం ఎస్ఆర్పీ-1 గని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నెల తో ఉత్పత్తి నిలిచిపోవాల్సిన ఎస్ఆర్పీ-1 గనికి రానున్న ఆర్థిక సంవత్సరానికి కూడా ఉత్పత్తి లక్ష్యం కేటాయింపుతో పాటు గని కొనసాగింపుకు అనుమతులు లభించిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోమవారం ఉదయం గనిని సందర్శించిన జీఎం, రీ-ఓపెన్ చేసిన 1 సీమ్లో జరుగుతున్న డెవలప్మెంట్ పనులను పరిశీలించి, వేగవంతంగా పూర్తి చేసి ఉత్పత్తిని ప్రారంభించేలా సూచనలు చేశారు.